తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రచ్చం నారరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
24 నవంబర్ 2025
సంపుటి 97
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

### – స్వయంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను సమీక్షించిన సీఎం రేవంత్
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- ప్రజా ప్రభుత్వం రెండేళ్ల విజయాలను ప్రదర్శించనున్న సర్కార్
- సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ విడుదల



తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ సదస్సుకు వివిధ దేశాల రాయిబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి..

మిగతా పేజీ 2 లో..

## భారత్ ఒక హిందూ దేశం

### - ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

- దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు



తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ..

మిగతా పేజీ 2 లో..

## స్పీకర్ అనర్హత నోటీసులు

### - గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఉత్కంఠ
- సమయం కోరుతున్న నేతలు
- ఇప్పటికే ఎనిమిది మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణ పూర్తి
- దానం, కడియం శ్రీహరికి స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ
- ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం ఆలస్యంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ధిక్కరణ నోటీసులు



తరంగాలు, డెస్క్ నవంబర్ 23 : కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరపున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు.

తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరపున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.

## తెలంగాణ మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా

### - ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు

- తెలంగాణ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూపులపై సైబర్ దాడి
- ఎస్బీఐ కేవైసీ అప్‌డేట్ పేరుతో మోసపూరిత సందేశాలు
- హానికరమైన ఏపీకే ఫైల్స్ ద్వారా వ్యక్తిగత వివరాల చోరీ
- గుర్తుతెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని పోలీసుల హెచ్చరిక

తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.

#### మోసం ఎలా జరుగుతోంది?

హ్యాకర్లు అత్యంత పకడ్బందీగా ఈ దాడికి పాల్పడ్డారు. ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు



దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, "మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు. ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది" ...

మిగతా పేజీ 2 లో..

## గచ్చిబౌలిలో రూ.14 కోట్ల భూమి కబ్జా

### - సహకరించిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

- నకిలీ జీపీఏ సృష్టించి భూమిని అమ్మేసిన కబ్జాదారుడు
- నిషేధిత భూముల జాబితాలో ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్
- కబ్జాదారుడితో కలిసి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం
- యజమాని ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు






## సంక్రాంతి సెలవుల తేదీలు వచ్చేశాయి..!



తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : తెలంగాణలోని విద్యార్థులకు గుడ్ న్యూస్. విద్యా సంస్థలకు జనవరిలో సంక్రాంతి సెలవులు దాదాపు 6 రోజులు లభించనున్నట్లు తెలుస్తోంది. తాజా అంచనాల ప్రకారం.. జనవరి 10 నుండి జనవరి 15, 2026 వరకు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ త్వరలో వెలువడనుంది. అటు ఏపీ ఇప్పటికే సంక్రాంతి సెలవులు జనవరి 10 నుండి 18, 2026 వరకు ఉంటాయని ప్రకటించింది.

## హైదరాబాద్‌లో తీవ్ర విషాదం

### - 6 నెలల క్రితం పెద్ద కూతురు.. ఇప్పుడు మిగిలిన కుటుంబం

- హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ఆత్మహత్య
- మృతులు శ్రీనివాస్, విజయలక్ష్మి, కుమార్తె శ్రావ్యగా గుర్తింపు
- ఆరు నెలల క్రితం పెద్ద కుమార్తె కావ్య బలవన్మరణం
- కూతురి మరణంతో మనస్తాపం, ఆర్థిక ఇబ్బందులే కారణమని అనుమానం



తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : హైదరాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆరు నెలల క్రితం పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకున్న విషాదం నుంచి కోలుకోకముందే, ఆ కుటుంబంలో మిగిలిన ముగ్గురూ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

మిగతా పేజీ 2 లో..

## పాలమూరు ముఠా భారీ మోసం

### - ఆన్‌లైన్ లోన్ల పేరుతో రూ.3 కోట్లు వసూలు



- ఆన్‌లైన్ లోన్ల పేరుతో భారీ మోసానికి పాల్పడిన ఏడుగురి అరెస్ట్
- కూలి పనులకు కోల్‌కతా వెళ్లి సైబర్ నేరాల్లో శిక్షణ
- ఏడాదిలో వెయ్యి మంది నుంచి రూ.3 కోట్లు కొల్లగొట్టిన ముఠా
- ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అమాయకులకు వల
- బాధితుడి ఫిర్యాదుతో ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

2

# గ్లోబల్ సమ్మిట్‌కు

## అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

### – స్వయంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి


మొదటి పేజీ తరువాయి.. మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు.

ఈ సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

# భారత్ ఒక హిందూ దేశం

## – ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



మొదటి పేజీ తరువాయి..
చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు. పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

# తెలంగాణ మంత్రుల

## వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా

### – ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలు

మొదటి పేజీ తరువాయి..
అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు.

ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే (APK) ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్ అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

**పోలీసుల హెచ్చరికలు**

ఈ ఘటనపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు జారీ చేశారు. ఎస్బీఐ లేదా మరే ఇతర బ్యాంకు పేరుతో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేసి ఉంటే, ఆందోళనతో తమ బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేయకుండా, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 15531కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్', ఆధార్/పాన్ అప్‌డేట్ వంటి పేర్లతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. మంత్రులు, వారి సిబ్బంది తమ వాట్సాప్ గ్రూపులు, ఖాతాలను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

# గచ్చిబౌలిలో రూ.14 కోట్ల భూమి కబ్జా

## – సహకరించిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్



మొదటి పేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని విలువైన స్థలంపై కన్నేసిన ఓ వ్యక్తి నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(జీపీఏ) సృష్టించి కబ్జా చేశాడు. మరో వ్యక్తికి ఆ స్థలాన్ని అమ్మేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించాడు. వాస్తవానికి నిషేధిత భూముల జాబితాలో ఉన్న ఆ ల్యాండ్ ను రిజిస్ట్రేషన్ చేయడం కుదరదు. కానీ కబ్జాదారుడితో కుమ్మక్కైన జాయింట్ సబ్ రిజిస్ట్రార్.. కాసుల కక్కుర్తితో నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్ట్రేషన్ చేశాడు. స్థలం అసలు యజమాని ఉత్తరప్రదేశ్ కు చెందిన వ్యక్తి కావడం, స్థానికంగా ఉండకపోవడంతో ఈ తతంగం మొత్తం నిరాటంకంగా జరిగిపోయింది. ఇటీవల నగరానికి వచ్చిన భూ యజమాని.. తన స్థలానికి ఈసీ తీసుకోవడంతో ఈ కబ్జా వ్యవహారం బయటపడింది. దీంతో పోలీసులను ఆశ్రయించి కబ్జాదారుడితో పాటు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పై కేసు పెట్టారు.

**నకిలీ జీపీఏ..**

ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌కు చెందిన ఆర్వీ.రమణకుమార్(65)కు గచ్చిబౌలి టెలికామ్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీలోని సర్వే నం.91లో 700 చదరపు గజాల స్థలం ఉంది. మార్కెట్ విలువ ప్రకారం ప్రస్తుతం ఈ స్థలం విలువ రూ.14 కోట్లు. 1987లో రమణకుమార్ ఈ స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఘజియాబాద్ లో ఉంటున్న రమణకుమార్ తరచుగా హైదరాబాద్ వచ్చి స్థలాన్ని చూసి వెళ్లేవాడు. ఇటీవల సదరు భూమిపై ఈసీ తీసుకోగా.. ఆ స్థలాన్ని చిట్టినీడి శేఖర్ బాబు అనే వ్యక్తి కొన్నట్లు రికార్డైంది. దీంతో ఆందోళన చెందిన రమణకుమార్ ఏంజరిగిందని ఆరా తీయగా.. కర్మన్‌ఘాట్‌కు చెందిన శ్రీకాంత్ చిగులూరి అనే వ్యక్తి నకిలీ జీపీఏ సృష్టించి తన స్థలాన్ని శేఖర్ బాబుకు అమ్మినట్లు బయటపడింది.

**నిషేధిత జాబితాలో ఉన్నా..**

రమణకుమార్ కు చెందిన ఈ 700 గజాల స్థలం నిషేధిత జాబితాలో ఉంది. అంటే, నిబంధనల ప్రకారం ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి వీలులేదు. అయినప్పటికీ రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఈ భూమిని శేఖర్ బాబు పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో రమణకుమార్ సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ తోపాటు శ్రీకాంత్ చిగులూరి, చిట్టినీడి శేఖర్ బాబు సహా ఈ భూమి అమ్మకానికి సహకరించిన పలువురు ఇతర నిందితులపై కేసు నమోదు చేశారు.

# హైదరాబాద్‌లో తీవ్ర విషాదం

## - 6 నెలల క్రితం పెద్ద కూతురు.. ఇప్పుడు మిగిలిన కుటుంబం ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి..
పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాంనగర్‌కు చెందిన శ్రీనివాస్ (45), ఆయన భార్య విజయలక్ష్మి (42) దంపతులు సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కావ్య, శ్రావ్య (16) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, వీరి పెద్ద కుమార్తె కావ్య ఆరు నెలల క్రితం ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి ఈ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురవుతోంది. నెల రోజుల క్రితమే వారు అంబర్‌పేట్‌లోని రామకృష్ణానగర్‌కు అద్దె ఇంటికి మారారు.

శనివారం వారి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తలుపులు తెరిచి చూడగా, శ్రీనివాస్, విజయలక్ష్మి, వారి రెండో కుమార్తె, ఇంటర్ విద్యార్థిని అయిన శ్రావ్య ఉరి వేసుకుని విగతజీవులుగా కనిపించారు.

పెద్ద కుమార్తె మరణంతో తీవ్ర మనస్తాపానికి గురవడం, దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు కూడా వారిని చుట్టుముట్టడంతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉంటారని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఒకే కుటుంబంలో నలుగురూ ఆరు నెలల వ్యవధిలో తనువు చాలించడం స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పాలమూరు ముఠా భారీ మోసం

## - ఆన్‌లైన్ లోన్ల పేరుతో రూ.3 కోట్లు వసూలు

మొదటి పేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : ఉపాధి కోసం కూలి పనులకు వెళ్లిన కొందరు యువకులు, సైబర్ నేరాల్లో ఆరితేరి తిరిగివచ్చి భారీ మోసాలకు పాల్పడిన ఘటన మహబూబ్‌నగర్‌లో వెలుగుచూసింది. ఆన్‌లైన్ లోన్ల పేరుతో ఏడాది కాలంలో సుమారు వెయ్యి మందిని మోసం చేసి, వారి నుంచి రూ.3 కోట్లకు పైగా కొల్లగొట్టిన ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జానకి శనివారం మీడియాకు వెల్లడించారు.

మహబూబ్‌నగర్ రూరల్ మండలం తువ్వగడ్డ తండాకు చెందిన ఏడుగురు యువకులు 2023లో ఉపాధి కోసం కోల్‌కతా వెళ్లారు. అక్కడ వారికి ఒక సైబర్ క్రైమ్ ముఠాతో పరిచయం ఏర్పడింది. వారి వద్ద ఆన్‌లైన్ మోసాలపై శిక్షణ తీసుకుని, కొంతకాలం కమీషన్ పద్ధతిపై పనిచేశారు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో, స్వయంగా పెద్ద మొత్తంలో సంపాదించాలనే దురాశతో 2024 చివర్లో సొంత ఊళ్లకు తిరిగొచ్చారు.

ఇక్కడికి వచ్చాక 'ధన', 'ఇండియా బుల్స్' పేరుతో నకిలీ ఆన్‌లైన్ లోన్ కాల్ సెంటర్లు ప్రారంభించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇచ్చి అమాయకులను ఆకట్టుకున్నారు. లోన్ కోసం సంప్రదించిన వారి నుంచి ఆధార్, పాన్ కార్డు వివరాలు తీసుకుని, వారికి నకిలీ లోన్ మంజూరు పత్రం పంపేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇన్సూరెన్స్, తొలి ఈఎంఐ అంటూ విడతలవారీగా డబ్బులు వసూలు చేసి, ఆపై వారి ఫోన్ నంబర్లను బ్లాక్ చేసేవారు.



ఈ నెల 19న మహబూబ్‌నగర్‌కు చెందిన హన్మంతు అనే వ్యక్తి నుంచి రూ.76,655 కాజేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు, సైబర్ క్రైమ్ విభాగం సిబ్బంది ఫోన్ లొకేషన్ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద లభించిన సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు చూసి పోలీసులు నివ్వెరపోయారు. నిందితుల నుంచి రూ.1.50 లక్షల నగదు, ఒక ఆటో, బైక్, ల్యాప్‌టాప్, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించి, కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా విచారిస్తామని ఎస్పీ తెలిపారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన డిప్యూటీ సీఎం

తరంగాలు, డెస్క్, నవంబర్ 23 : ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ఆహ్వానం మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

అన్నపూర్ణ స్టూడియోస్‌కు చేరుకున్న భట్టి విక్రమార్కకు నాగార్జున సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్టూడియో ఆవరణలో ఉన్న దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు విగ్రహానికి భట్టి పూలమాల వేసి నివాళులర్పించారు. స్టూడియోలోని ఆధునిక సాంకేతిక వనరులు, ఫిల్మ్ స్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాల గురించి నాగార్జున ఆయనకు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా భట్టి విక్రమార్క స్టూడియోలో ప్రదర్శించిన ఓ లఘు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఫిల్మ్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినిమా, మీడియా, డిజిటల్, ఇతర సృజనాత్మక రంగాల్లో తెలంగాణ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.



# వనమంతా జనం



తరంగాలు / మెదక్, నవంబర్ 23 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత దేవస్థానం లో ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలతో నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మ దర్శనం చేసుకున్నారు. మంజీరా నదీ స్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానం లో అమ్మ వారి నామస్మరణ తో మారుమోగింది వనదుర్గమ్మ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.ఆలయ అధికారులు భక్తులకు తగ్గట్టు ఏర్పాట్లు చేశారు.

# మహిపాల్ దంపతులకు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు



తరంగాలు, / తుర్కపల్లి, నవంబర్ 23: తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగె మహిపాల్, లావణ్య దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిపాల్, లావణ్య దంపతులను శాలువాతో సన్మానించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తమను అభినందించడం పట్ల దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫేక్ ట్రేడింగ్, ఐపిఓలు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్పి డి. వి. శ్రీనివాస రావు

తరంగాలు / మెదక్, నవంబర్ 23 : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ రోజురోజుకీ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న సమయం లో అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని అన్నారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద ఆర్థిక నష్టాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్లైన్ ట్రేడింగ్, బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా మోసపోతున్న మూడు ప్రధాన రకాల సైబర్ నేరాలపై జాగ్రత్తలు సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజల డబ్బును దోచుకునే నకిలీ ట్రేడింగ్ యాప్లు, వెబ్సైట్లు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రముఖ కంపెనీ పేరుతో నకిలీ ఐ పి ఓ లను చూపించి పెట్టుబడులు దోచుకునే మోసపూరిత పద్ధతులు పెరుగుతున్నాయని చెప్పారు. ఆన్లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరిట మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడిగా అడిగి అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి భారీ మొత్తాలు వసూలు చేసే మోసాలు విస్తరిస్తున్నాయని వివరించారు. జిల్లా ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండేందుకు కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గుర్తు తెలియని లింకులు లేదా యాప్లను డౌన్‌లోడ్ చేయవద్దని, బ్యాంక్ ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# సొసైటీ ఐకేపీ సెంటర్ల పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టడం సరికాదు




జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 23, (తరంగాలు) : మండలం లోని అలియాబాద్ ప్రాంతం లో వ్యవసాయ భూమి కలిగిన రైతు వడ్లు కొనడం లేదు అని బీజేపీ నాయకులకు సమస్యలు తెలియచేయడం జరిగింది. బిజెపి స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి,మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరాగోని యాదగిరి గౌడ్ బూత్ అధ్యక్షులు మొటుక ప్రేమ్ అన్నేబోయిన సంతోష్ చవనబోయిన శ్రీను,తాటికాయల హరికృష్ణ తో కలిసి సమాచారం కోసం పాక్స్ సెంటర్ నీ సంప్రదించడం జరిగింది. అనంతరం ఎర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రైతుల మంచి చేస్తాం అని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బి ఆర్ యస్ లాగే వంచిస్తున్నది. అధికారం లోకి వచ్చి రెండు వసంతాలు గడుస్తున్న రైతులకు ఇస్తాను అన్న బోనస్ సంగతి మర్చిపోయారు. ఐకేపీ సెంటర్లు సొసైటి లు అంటూ రైతులను ఇబ్బంది చేయడం కాంగ్రెస్ పార్టీ బి ఆర్ యస్ పార్టీని మించిపోయింది.00 లోపు ఉన్న వడ్ల బస్తాలను సెంటర్ లోనే తూకం వేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి. సెంటర్ల లో హమాలీలా చార్జీలు ఎలాగూ చెల్లిస్తున్నారు పనిలో పనిగా అక్కడే తక్కువ సంచులు తూకం వేస్తె రైతులకు హామీలీలకు చాలా ఉపయోగం ఉంటుంది. తరుగు మెరిగెల పేర్లతో రైతులను కన్నీరు పాలు చేస్తున్న సెంటర్లు. సెంటర్లలలో వడ్లు ఎండలేదు అని తీసుకోకుండా కారణాలు చెప్పడం వాళ్ళ రైతులు ఏం చేయాలో తెలియక స్థలం లేక రోడ్ల పైన ఎండపోస్తున్నారు. ఏ ప్రయాణికుడుకి నష్టం జరిగిన ఐకేపీ సొసైటీ సెంటర్లు మ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. సొసైటీ చేర్మెన్ డైరెక్టర్ ల నిర్లక్ష్యం వాళ్ళ రైతులు యూరియా అందాక రుణమాఫీ కాకా అనేక ఇబ్బందులు పడుతున్నారు.కనీసం కార్యాలయం శిదిలవస్థలో ఉన్న ఇప్పటికి పట్టించుకోవడం లేదు

# మృతుని కుటుంబానికి బియ్యం అందించిన బి.ఆర్.ఎస్ నాయకులు



నర్సంపేట నవంబర్ 23 తరంగాలు : అక్కల్ చెడ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు పడదం అనిల్, సునీల్ ల తండ్రి పడిదం మల్లయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు తూటి శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధోని రామచంద్రు నాయకులు కేశ బోయిన సారయ్య సంఖ్యల శ్రీకాంత్ గుర్రాల వసంత ముత్యం సరోజన పడిదం మౌనిక లావుద్య వీరు పెండ్యాల యాకయ్య పడిదం మల్ల స్వామి కేశ బోయిన నరసయ్య తోటి నరసయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - కలెక్టర్ కార్యాలయం ముందు బి.ఆర్.ఎస్ ధర్నా



నర్సంపేట నవంబర్ 23 తరంగాలు : కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి తెలంగాణ బీసీలను మోసం చేసిందని బి ఆర్ ఎస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించకుండా స్థానిక సంస్థలు నిర్వహించడం పట్ల బి ఆర్ ఎస్ నాయకులు ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీని ఇచ్చి ఇప్పుడు హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సబబు కాదన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు




కల్వకుర్తి, నవంబర్ 23, తరంగాలు ప్రతినిధి : బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు, అభిమానులు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, పలు సేవా కార్యక్రమాలు చేశారు. కడ్తాల మండల కేంద్రంలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభిమానుల కోలాహలం మధ్య ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వృద్ధులకు నియోజకవర్గ వ్యాప్తంగా దుప్పట్లను పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్పుల దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచులు రామక్రిష్ణ, పాండు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమండ్ల రాము, వీరేంద్ర, వీరేశ్, సాయి, నాయకులు లాయక్ అలీ, అమృతం పాండు, మంగళపల్లి నరసింహ, బుచ్చి బాబు, దాసు, పాండు, దాసు, సురేష్, శ్రీకాంత్, మహేశ్, వంశీ, సాయి, శ్రీను మహిళలు తదితరులు పాల్గొనారు.

# లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ రద్దుకు ఐక్యంగా ఉద్యమించాలి

- వ్యవసాయ మార్కెట్ హమాలి రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్




నర్సంపేట ఆర్సీ, నవంబర్ 23, తరంగాలు : నర్సంపేట ఎన్నో దశాబ్దాలుగా కార్మికులు తమ రుధిరం చిందించి పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ రద్దుకు ఐక్యంగా ఉద్యమించాలని వ్యవసాయ మార్కెట్ హమాలి రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ గేటు ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి, లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ పత్రాలను కార్మికులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మునీశ్వర్ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్ లో యూనియన్ లు పెట్టుకోకుండా, సమ్మె హక్కులను కాలరాయడం, పనిగంటలు పెంచడం, మినిమం వేజేస్ నిర్ణయించడంలో యాజమాన్యాల నిర్ణయానికి వదిలేయడం , కార్మిక సంక్షేమం కాలం రాయడం వంటి యాజమాన్య అనుకూల , కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం అంటే పేదలైన బహుజన కార్మికులను ,మనువాద అగ్రకుల పెట్టుబడి దారి కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే కుట్రలో భాగమే అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రైతాంగ ఉద్యమం ఎలా ప్రతిఘంటించిందో కార్మిక వర్గం కూడా అదే స్ఫూర్తితో ఈ లేబర్ కోడ్ లను రద్దు చేసేదాకా ఐక్యంగా పోరాటాలు చేయాలని, ఏఐటీయూసీ అందుకు చొరవ చూపుతుంటూ కార్మికులకు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య, బొల్లం ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ హమాలి సంఘం పిడుగు మొగిళి, అడుప కుమారస్వామి, వైనాల సాయిలు, ఎలబోయిన రవి, ఓదెల కనకమల్లు, ముస్కు కుమార్, చిన్నాల సారంగం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన పెద్ది









నర్సంపేట నవంబర్ 23 తరంగాలు : నర్సంపేట నియోజకవర్గం లో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు నర్సంపేట మండలం ముగ్దమ్ పురం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి పెద్ది హాజరై శుభాకాంక్షలు తెలిపాడు దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన కక్కెర్ల సారయ్య ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండెకారి రవికుమార్ బైగాని రఘురాం ప్రసాద్ కక్కెర్ల ప్రమోద్ ఎండి అక్బర్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నల్లబెల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పిట్టల మల్లయ్య మరియు మడిపెద్ది సరస్వతి లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

- మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట
- గీసుగొండ మండలంలోని కొనయమాకుల రైతు వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





వరంగల్ ప్రతినిధి,నవంబర్ 23,తరంగాలు : మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం గీసుగొండ మండలంలోని కొనయామకుల రైతు వేదికలో మండల పరిధిలోని మహిళలకు జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మన ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా,రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ప్రతి 10 సంవత్సరాలలో చేయలేని పనులు గుర్తుంచుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచేలంచలుగా నెరవేరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మొదటగా ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు. పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలవాలి అని, మహిళా శక్తి ఉప్పనల ముందుకు సాగాలని అన్నారు. మహిళలకు సాంఘిక చైతన్యం, పొదుపు అలవాటు చేసి,ఆర్థిక పరిస్థితికి మహిళ సమస్యలు ఉపయోగపడతాయని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ఎమ్మెల్యే ఊకల్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు వదిలి మైదానాల్లో చేరాలి - మంత్రి వాకిటి శ్రీహరి

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 23,తరంగాలు : విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మత్తు వదిలి మైదానాల్లో చేరాలని, క్రీడారంగ బలోపేతంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ మైదానంలో వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3 రోజుల పాటు ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర 11వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర మత్య, క్రీడా మరియు యువజన సర్వీసులు, పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి వాకటి శ్రీహరి, స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మెడల్స్ ప్రధానం చేశారు. తొలుత మంత్రి శ్రీహరి, చైర్మన్ శివసేనరెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు ప్రజా ప్రతినిధులను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు మోడల్ ప్రధాన విచ్చేసిన మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యేలను షీల్డ్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడపై ఫోకస్ పెడితే 100శాతం రాణిస్తారని, క్రీడాకారులు క్రీడలపై 100శాతం డెడికేషన్, కమిట్మెంట్ పెట్టి రాణించి ప్రపంచ స్థాయిని ఆకర్షించాలని అన్నారు. తాను క్రికెట్ ప్లేయర్ అని, ఇప్పుడు ఈ సమయంలో ఉన్న ఎంకరేజ్మెంట్ మాత్రమే ఉంటే నేను ఇండియా లెవెల్లో రాణించే వాడిని అని, మా సమయంలో పెద్దగా ఎంకరేజ్మెంట్ లేదని, తాను కొంతమంది క్రీడాకారులను చూసి ఇన్స్పైర్ అయ్యి క్రీడల్లో రాణించాలని, ఒక క్రీడాకారుడిగా తెలంగాణలో క్రీడాకారులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు, యువత పేరెంట్స్ ను మోసం చేయకూడదని, పేరెంట్స్ అనునిత్యం మీకోసమే ఆలోచించి కష్టపడతారని, టైం వేస్ట్ చేయొద్దని, సమయం అత్యంత విలువైనదని, వరంగల్ జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటీవలే హనుమకొండలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన పారా అథ్లెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దీప్తిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అభినందించి ప్రోత్సాహకం అందజేశారని, తెలంగాణకు చెందిన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో రాణించాలని అన్నారు.అదే విధంగా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ఆర్గనైజర్ లను మంత్రి శ్రీహరి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ యూనివర్సిటీకి ఎంతో చరిత్ర ఉందని, కాకతీయ యూనివర్సిటీలో ఓపెన్ జిమ్, సింథటిక్ ట్రాక్, లైటింగ్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారని, వాటి ఏర్పాటుకు ఏర్పాటుకు సహకరిస్తూ కాకతీయ యూనివర్సిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామన్నారు. కాకతీయ యూనివర్సిటీలో నేను హాకీ ఆడేవాడినని, నా స్పోర్ట్స్ కెరియర్ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, 1989లో నేను సబ్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయ్యానని చెప్పారు. మా కెరియర్ అంతా కష్టాలతో కూడుకున్నదని, మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా క్రికెట్ ప్లేయర్ అని, ఫాస్ట్ బౌలర్ అని, క్రీడారంగం అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, అందులో భాగంగానే వరంగల్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసి ఇటీవల ప్రారంభించారని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రానుంచి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మూడు రోజుల పాటు కేయూలో పోటీలను నిర్వహించేందుకు సహకరించిన పోలీస్, ఇతర అధికారులకు ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కూడా చైర్మన్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట రెడ్డి, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు, క్రీడా శాఖ అధికారులు, తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు శృతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.ఆర్ దివ్యజ - శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.









# వివాహాది శుభకార్యాలకు హాజరైన పెద్ది సుదర్శన్ రెడ్డి





నర్సంపేట నవంబర్ 23 తరంగాలు : నర్సంపేట నియోజకవర్గం లో ఆదివారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన గండు సదయ్య పద్మ పుత్రుడు శ్రావణ్ పూజిత వివాహం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరగగా పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం రుద్రగూడెం గ్రామం మట్టేవాడ రవీందర్ మంజుల కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ క్లస్టర్ ఇన్చార్జి గందె శ్రీనివాస్ గుప్తా మొగిలి తోపాటు నాయకులు పాల్గొన్నారు నర్సంపేట మండలం నర్సనాయక్ తండ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అజ్మీర సాంబయ్య భద్రమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ అఖిల వివాహం ఖానాపురం మండల కేంద్రంలో జరగగా వివాహ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ టిప్పర్ పట్టివేత



నర్సంపేట నవంబర్ 23 తరంగాలు : ఖానాపురం మండలం ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో అక్రమంగా మట్టి తరిలిస్తున్న జేసీబీ టిప్పర్ ను బీటు ఆఫిసర్ వెంకన్న పట్టుకున్నట్లు నర్సంపేట ఫారెస్ట్ రెంజర్ రవికిరణ్ తెలిపారు. అయన కథనం ప్రకారం...వరంగల్ జిల్లా ఖానాపురం మండలం వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిదధిలోని రేవతండా శివారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో శనివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు బీటు ఆఫిసర్ సిబ్బంది వెళ్ళగా సంఘటన స్థలంలో మట్టి తోడుతున్న జేసిబీ,టిప్పర్ కనిపించడంతో వాహనాలను స్వాధీనపర్చుకుని నర్సంపేట అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. అట్టి వాహనాలను సీజ్ చేపట్టినట్లు రేంజర్ వివరించారు.

# అభ్యుదయ అమూల్య గ్రామ సంఘాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ





నల్లబెల్లి /నవంబర్ 23 తరంగాలు : నల్లబెల్లి మండలం బోల్లోని పల్లె గ్రామంలో ఆదివారం అభ్యుదయ గ్రామ సంఘం. అమూల్య గ్రామ సంఘం పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలుదాసరి విజయనిర్మల, భూమా ఉదయభాను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు.కార్యక్రమంలో వివో ఓబి సభ్యులు ఎం. కవిత, జి. నాగలక్ష్మి, పి. మనోహర్, జి. స్రవంతి, ఎం. మమత, బి. వెంకటలక్ష్మి, మానస, ఎండి. సల్మా, ఎస్. ఉమా, కే. సరిత పాల్గొన్నారు. అలాగే వివోఏ సభ్యులు పోలుదాసరి రమేష్, హంస రమాదేవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ పేద కుటుంబాల సంక్షేమానికి దోహదపడుతుందని, గ్రామ స్థాయి మహిళా సంఘాల బలోపేతానికి ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి



నర్సంపేట ఆర్సీ, నవంబర్ 23,తరంగాలు : మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. ఆదివారం నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు.అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "కోటి మహిళలు %-% కోటీశ్వరులు" లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం ( ఎస్ హెచ్ జి) భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట మండలంలో ఇప్పటికే పలు మహిళా సంఘాలు విశేష ఆర్థికాభివృద్ధి సాధించి విజయవంతమైన ఆదర్శంగా నిలిచాయి అని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపార నమూనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి ప్రతీ మంచి ప్రయత్నానికి తగిన సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని అన్నారు. అలాగే, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్‌కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలయి శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

- మాధన్నపేట చెరువులో చేపపిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



నర్సంపేట ఆర్సీ, నవంబర్ 23,తరంగాలు : నిరాదారణకు గురైన మత్స్యకారుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు నింపుతోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి విడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రైతులు, యువకులు, మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్ రమణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి








వరంగల్ ప్రతినిధి, 23, నవంబర్, తరంగాలు : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన వారి ఉత్సవాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, సత్యసాయి ట్రస్ట్ భక్తులు,జిల్లా అధికారులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా స్ఫూర్తి, ఆయన బోధించిన మానవతా విలువలను స్మరించుకుంటూ జిల్లాలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించుటకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు జిల్లా అధికారులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో సత్యసాయి భగవాన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని పిల్లలకు సన్మార్గాన్ని బోధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని సత్యసాయి ట్రస్ట్ వారు శ్రీ సత్య సాయి బాబా గురించి వారు చేసిన సేవలను 10 మందికి పంచే ప్రయత్నంలో భాగంగా వారి శత జయంతి ఉత్సవం వేదికగా మారినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టి డబ్ల్యూ జేఏ రాష్ట్ర కార్యవర్గం విస్తరణ

- గిరిజన పత్రికా ప్రముఖుల గళం మరింత బలం




నర్సంపేట ఆర్సీ, నవంబర్ 23, తరంగాలు : రాష్ట్ర ముఖ్యచీఫ్ అడ్వైజర్ గా దేవరాజు ఏకాంబ్రం మెట్రో ఈవినింగ్ వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎంపిక.అనాధ పిల్లల మార్గదర్శకుడు. రాష్ట్రీయ మానవ గౌరవ అవార్డు గ్రహీత. రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న మెట్రో ఈవినింగ్ వరంగల్ ప్రతినిధి.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టిడబ్ల్యూజేఏ) సంస్థ నూతన శక్తితో తన రాష్ట్ర కార్యకలాపాలకు ప్రాణాన్ని పోసింది. నేటి డిజిటల్ యుగంలో గిరిజన ప్రాంత పత్రికా విలేఖరుల కష్టాలను, వారి ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే అచంచల విశ్వాసంతో, రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, (22 నవంబర్ 2025) కొంతమంది యువ, క్రియాశీలక సభ్యులను రాష్ట్ర కమిటీలోని కీలక పదవులకు, ప్రాంతీయ ఇన్‌చార్జులుగా నియమించారు. ఈ నియామకాలు తక్షణమే ఆచరణలోకి వచ్చినట్లు ఆయన ప్రకటించారు. దేవరాజు ఏకాంబ్రం ముఖ్య (చీఫ్ అడ్వైజర్) నియమితులై, సంస్థకు జ్ఞాన తరంగాన్ని అందించే బృహత్తర బాధ్యతను స్వీకరించారు. గత 25 సంవత్సరాల నుండి వివిధ సేవా కార్యక్రమాలలో ట్రస్టు నెలకొల్పి సర్వ మానవాళికి సేవలు అందించడం అదే కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం గమనించిన సంఘం ముఖ్య అడ్వైజర్ గా ఎంపిక చేయడం జరిగినది. వారికున్న పరిపూర్ణమైన జ్ఞానాన్ని సంఘానికి ఉపయోగపడాలని కార్యాలకు సభ్యులందరూ ఆమోదించారు ఏకగ్రీవంగా మాలలోతు విజయ్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షునిగా నియమితులవగా, సంస్థలో కట్టుబాట్లను, నిబద్ధతను పెంచే కీలక ఘట్టాన్ని చేపట్టారు. గూగులోతు శ్రీనివాస్ నాయక్ తోట కృష్ణ నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. తెజావత్ శ్రీనుకు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్/ఇన్‌చార్జ్ బాధ్యతలు దక్కగా, నేనావత్ సుధాకర్ నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, నవతెలంగాణ రిపోర్టర్ కేదారి దుర్గయ్య కోశాధికారిగా ప్రత్యేక బాధ్యతలకు నియమితులయ్యారు. ఇంకా, మాలలోతు శాంతి కుమార్, అమ్రు నాయక్, భూక్యా నర్సింహా రమేష్ నాయక్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రకటించారు.టి డబ్ల్యూ జే ఏ సంస్థాగత లక్ష్యాలు మూలమూలలకు విస్తరించేలా, వివిధ ప్రాంతాలకు నూతన ఇన్‌చార్జులను బానోత్ వెంకన్న నాయక్ నియమించారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం జిల్లాల బాధ్యతలను బానోతు లక్ష్మణ్, బానోత్ వెంకన్న నాయక్ మాలోత్ శాంతి కుమార్ లు పర్యవేక్షిస్తారు. నల్గొండ ఉమ్మడి జిల్లాకు యాదగిరి జాటోత్ యాకుబ్ నాయక్ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి బాధ్యతలను బానోతు రాంకుమార్ ఆంగోతూ విశ్వకుమార్ లకు అప్పగించారు. ఆదిలాబాద్, నిజామాబాద్ కరీంనగర్ జిల్లాల ఇన్‌చార్జులుగా భూర్కా యాదగిరి, బానోత్ వెంకట్ నాయక్ దేవరాజు ఏకాంబరం లను నియమించారు. మహబూబ్ నగర్ మెదక్ జిల్లాల పర్యవేక్షణ గూగులోత్ మహేందర్, బానోత్ భగవాన్ రాంపల్లి నర్సింహా ల వశమైంది. రాష్ట్రాల వారీగా, ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జిగా గూగులోత్ శ్రీనివాస్ నాయక్, మహారాష్ట్ర ఇన్‌చార్జిగా తోట క్రిష్ణ నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ, పత్రికా విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల పత్రికా ప్రముఖుల సంక్షేమానికి తమ సేవలను అంకితం చేసి, సంస్థ గౌరవాన్ని శిఖరాలకు చేర్చాలని అధ్యక్షులు ఆకాంక్షించారు.

# దూసుకు వస్తున్నా సేన్యార్ తుఫాన్


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నవంబర్ 23 తరంగాలు : ఈ తుఫాన్ ఎక్కడ తీరాన్ని దాటుతోంది, అనేది దాని గురించి ఇంకా క్లారిటీ ఐతే లేదు, అక్టోబర్ లో వచ్చే తుఫాన్లను అంచనా వెయ్యగలం, నవంబర్ లో వచ్చే తుఫాన్ అంచనా వైయడం కష్టం కాకపోతే మనకు సమయం దగ్గర కి వచ్చాక తీరాన్ని దాటే సూచనలు అధికంగా ఉంటాయి. సేన్యార్ తుఫాన్ అండమాన్ నుంచి ఒక పిడనం గా ఏర్పడింది, రేపటికి అల్పపీడనం గాను, 24 నాటికీ వాయుగుండం గా బలపడి 26 నాటికీ తుఫాన్ మారే సూచనలు 100% గాలులు తీవ్రత ఉంటుంది... 26, 27, 28, 29, 30 డిశంబర్ 1, 2 తేదీల్లో చాలా చాలా ముఖ్యం. తమిళనాడు - చెన్నై, ఆంధ్రప్రదేశ్ - నెల్లూరు ==== కాకినాడ మధ్య ఒడిస్సా- పశ్చిమబెంగాల్, బాంగ్లాదేశ్ ఎక్కడైనా తీరాన్ని దాటొచ్చు. ముందుగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు,( రైతులు ముక్యంగా) వరి పండించిన రైతులు తమ ధాన్యన్ని జాగ్రత్త పరుచుకోవాలి,రోడ్లు పైనా,కాళీ స్థలాల్లో అరబెట్టిన ధాన్యన్ని జాగ్రత్త చేయండి. తుఫాన్ వల్ల ఆస్థి నష్టం,ప్రాణనష్టం, రోడ్లపై వున్నా అనుమానం వున్నా ఎత్తైన చెట్లనునరికించడం ముందుగానే చర్యలు తీసుకోవాలి. అక్టోబర్ చివరి వచ్చిన మంతా తుఫాన్ ఏఫెక్ట్ చెట్టు, విద్యుత్ స్తంబాలు నే లకు వరగడంకరెంట్ కోత గురి కావడం



ఎన్నో చూసాం, (మొత్తం రికవరీ అవ్వడానికి 24 గంటల పైనే సమయం పట్టింది))అలా జరగకుండా ముందుగానే జాగ్రత్త లు తీసుకోవాలి. విద్యుత్ తీగలపై వేలాడే చెట్ల కొమ్మలు తొలిగించాలి. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి. సేన్యార్ తుఫాన్ ఎక్కడైనా తీరాన్ని దాటొచ్చు...

# సత్యసాయి శత జయంతికి వేల కోట్ల విరాళాలు ఇచ్చిన వారెవరు ?

పుట్టపర్తి నవంబర్ 23 తరంగాలు : పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని, రాష్ట్రపతి నుంచి దేశంలోని ముఖ్యులైన ఆయన భక్తులు ఎంతో మంది వస్తున్నారు. విదేశీ భక్తులూ వస్తున్నారు. ఆయనపై భక్తి ఉన్న వారంతా వచ్చి ప్రశాంతి నిలయంలో ఆయనగతంలో దర్శనం ఇచ్చే చోట కనిపిస్తున్న ప్రతిమమూర్తిని దర్శనం చేసుకుని ధ్యానం చేసుకుంటున్నారు. ఆయన చేసిన సేవల్ని స్మరించుకుంటున్నారు.



### సేవల్లో ఆయన దేవుడే

సత్యసాయి సేవలు సామాన్యమైని కావు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులను కూడా చేసారు. అనంతపురం జిల్లాలో దాదాపు 750 గ్రామాలకు తాగునీరు అందించిన "శ్రీ సత్యసాయి తాగునీరు పథకం" ఓ రికార్డ్. అప్పట్లోనే రూ. 300 కోట్లకుపైగా ఖర్చు పెట్టారు. పుట్టపర్తి, బెంగళూరు వైట్‌ఫీల్డ్ లోని శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు గుండె, మెదడు, కిడ్నీ, కంటి శస్త్రచికిత్సలు ఒక్క రూపాయి లేకుండా చేస్తున్నాయి. గత 15 ఏళ్లలో ఈ రెండు ఆస్పత్రుల్లోనే 35 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందాయి. శ్రీ సత్యసాయి విద్యా విహార్ వ్యవస్థ కింద భారతదేశంలో 100కి పైగా పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రశాంతి నిలయంలో ఉన్న శ్రీ సత్యసాయి ఉన్నత విద్యా సంస్థ ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి.

### సత్యసాయి వల్లే పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు

పుట్టపర్తిలో 1990లోనే ఎయిర్ పోర్టు ఉంది. అక్కడకు కమర్షియల్ విమానాలు రావు. కానీ సత్యసాయి దర్శనం కోసం వచ్చే విమానాలతో సందడిగా ఉంటుంది. పుట్టపర్తిని మోడరన్ టౌన్‌గా మారిందంటే దానికి కారణం సత్యసాయినే. ప్లానెటేరియం, మ్యూజియం, రైల్వే స్టేషన్, స్టేడియం ఉన్నాయి. సత్యసాయి ఎప్పుడూ విదేశాలకు వెళ్లలేదు. ఒక్క సారి మాత్రమే ఆఫ్రికా వెళ్లారు. అయితే బెంగళూరు వైట్ ఫీల్డ్ ఆశ్రమంలో ఉండేవారు లేకపోతే పుట్టపర్తిలో ఉండేవారు. అయినా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారు.

### కానీ సేవలకు నిధులన్నీ ఎవరిచ్చేవారు ?

సత్యసాయి ఇప్పుడు జీవించి లేరు.ఆయన పుట్టింది నిరుపేద కుటుంబంలోనే. చిన్న వయసులోనే సత్యసాయిగా మారిన తర్వాత సేవా కార్యక్రమాలు.. సేవా సామ్రాజ్యం విస్తరించింది. వందలు, వేల కోట్లతో సేవలు చేశారు. మరి ఆ నిధులన్నీ ఎక్కడి నుంచి వచ్చాయన్నది సామాన్యులకు సైతం అర్థం కాని ప్రశ్న. ప్రజల్ని దోచుకునే రాజకీయ నేతలు ఆయన వద్ద దాచి పెడతారని చెప్పుకునేవారు. ఏదీ నిజం కాలేదు. అలాగే ఆయనకు ఎవరెవరు విరాళాలు ఇస్తే ఇన్ని భారీ కార్యక్రమాలు చేపట్టగలిగారో కూడా ఎవరికీ తెలియదు. ఏదైనా.. సక్రమమో.. సక్రమమో.. అలా సంపాదించిన సొమ్ము మళ్లీ బాబా ద్వారా పేద ప్రజల సేవలకే ఉపయోగపడిందని సంతృప్తి మాత్రం చాలా మందికి ఉంటుంది.

# కొత్త జిల్లాలు, పేర్ల మార్పు ఎంత సాగితే అన్ని వివాదాలు

అమరావతి నవంబర్ 23 తరంగాలు : జగన్ హయాంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజను సరి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇందు కోసం కమిటీలను నియమించారు. కానీ ఇది లేనిపోని సమస్యలను తెచ్చుకోవడం అన్నట్లుగానే సాగుతోంది. జిల్లాలను పునరుద్ధరణ వ్యవస్థీకరించడం, కొత్త జిల్లాలు, పేరు మార్పులపై కొత్తగా వస్తున్న డిమాండ్లు, వివాదాలు రాజకీయ, సామాజిక చర్చనీయాంశాలుగా మారుతున్నాయి. చంద్రబాబు మార్కాపురం నుంచి జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. ప్ర దర్శి, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలు ఇందులో ఉంటాయి. అన్నమయ్య జిల్లాలో మదనపల్లెకు పుంగనూరు, పిలేరు, తంబల్లపల్లె మండలాలు చేర్చాలని ప్రతిపాదన ఉంది. ఆదివాసీ ప్రాంతాల్లో రంపచోడవరం, చింతూరు మండలాలతో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. పోలవరం ముంపు ప్రాంతాలన్నింటితో ఓ జిల్లా ఏర్పాటు చేస్తామని గతంలో టీడీపీ హామీ ఇచ్చారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఒకే జిల్లాలో ఉండాలని, హెడ్‌క్వార్టర్లకు 125 కి.మీ. దూరం లేకుండా చూడాలన్న సూచనలు ఉన్నాయి. నూజివీడును ఏలూరు జిల్లా నుంచి ఎన్టీఆర్‌కు మార్చడం.. కైకలూరును కృష్ణా జిల్లాలో కలపడం, గూడూరును నెల్లూరుకు మార్చడం, పెనమలూరు, గన్నవరం ను కృష్ణా నుంచి ఎన్‌టీఆర్‌కి మార్చడం వంటి సూచనలు ఉన్నాయి. ఇలాంటివి చాలా ఉన్నాయి. విజయవాడలో కలిసిపోయిన పెనమలూరు జిల్లాకేంద్రం మచిలీపట్నంలో ఉండటం ఏమిటన్న ప్రశ్న వస్తోంది. పేర్ల మార్పు పైనా ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఏ పేర్లు పెడతారన్నదానిపై అనేక వదంతులు వచ్చాయి. ఏదీ ఫైనల్ కాలేదు. కానీ ఈ విషయాల్లో ఎంతగా నాన్చితే.. ఎంతగా ప్రచారం




జరిగితే అన్ని డిమాండ్లు పుట్టుకు వస్తాయి. రె వెన్యూ శాఖ రిపోర్ట్‌ను ముఖ్యమంత్రికి సమర్పించనుంది. క్యాబినెట్ సమావేశంలో చర్చించి, డిసెంబర్‌లోపు జీఓలు జారీ చేస్తారు. ప్రజావేదికలు, డేటా ఆధారంగా ప్రజలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రులు హామీ ఇస్తున్నారు. కానీ ఇక్కడ అసలైన సమస్య ఉంది. జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. దానికి తగ్గట్లుగా విభజన చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే, పరిపాలన సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది కానీ, రాజకీయ వివాదాలు, ప్రాంతీయ డిమాండ్లు పెరిగితే, మరిన్ని సవాళ్లు ఎదురవుతాయి.

# దేశినేనిపాలెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



మధిర నవంబర్ 23 తరంగాలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక%ఁ% విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి దేశినేనిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల ఝాన్సీకిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సి సి.భారతి అధ్యక్షత వహించగా ఉప సర్పంచ్ రామకృష్ణ రేషన్ డీలర్ లంకల నరపరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు వెలుగు లీడర్స్ మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక %ఁ%విద్యుత్ శాఖమంత్రి భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు

# కొత్తగూడెం నియోజకవర్గం చింత వెంకటరావు పార్థివదేహానికి నివాళులర్పించిన కోనేరు పూర్ణ



పాల్వంచ నవంబర్ 23 తరంగాలు : పాల్వంచ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత నాగరాజు తండ్రి సీనియర్ నాయకులు %ఁ% ప్రముఖ వ్యాపారవేత చింత వెంకటరావు స్వర్గస్తులైనారు వారి భౌతిక కాయానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచంద్రరావు. (పెద్ద బాబు) ఈ కార్యక్రమంలో కళ్యాణం లక్ష్మీపతి, రావి రాంబాబు, పాటిబండ్ల అభినవ్, ఎండీ.అజీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ధర్బార్ కు అన్నీ శాఖల ఐటీడిఏ అధికారులు సకాలంలో హాజరుకావాలి

భద్రాచలం,23 నవంబర్, తరంగాలు : సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# ఊటుకూరు గ్రామంలోకి విఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ఏపీ ఊటుకూరు నవంబర్ 23 తరంగాలు : గ్రామంలో కి వి ఆర్ హాస్పిటల్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు తెలిపారు. 23- 11- 2025 అనగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు "సచివాలయం ప్రక్కనగల రైతు సేవా కేంద్రం" నందు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు "డా.యు.హర్షిత" ఎం డి గైనకాలజిస్ట్, "డా.కోట రాంబాబు" ఏం ఎస్ సర్జన్ వైద్యసేవలు అందిస్తారు. ఈ క్యాంపు నందు గర్భిణీ స్త్రీలకు, సంతానం లేని వారికి, కిడ్నీలో రాళ్ళు ఉన్న వారికి ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా వైద్యం చేయబడును. లభించు వైద్య సేవలు

1) స్కానింగ్ (గర్భిణీ స్త్రీలకు, పిల్లలు లేనివారికి స్త్రీల ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి)

2) ఐ సి జి (గుండె సంబంధిత బాధలున్న వారికి)

3) ఉచితంగా రక్త పరిక్షలు (షుగర్, రక్తం శాతం మొదలైన)

పై పరీక్షలు చేసి సంబధిత రోగానికి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

# ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.







కుత్బుల్లాపూర్ నవంబర్ 23 తరంగాలు : నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్ నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసుకున్న ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ప్రసాదంపై వ్యాఖ్యలు... క్షమాపణలు చెప్పిన యాంకర్ శివజ్యోతి.

- తిరుపతి ప్రసాదంపై వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్న యాంకర్ శివజ్యోతి.
- సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు రావడంతో క్షమాపణలు
- నా మాటలు తప్పుగా ఉన్న మాట వాస్తవమంటూ అంగీకారం
- వీడియో విడుదల చేసి తన ఉద్దేశాన్ని వివరించిన శివజ్యోతి



హైదరాబాద్ నవంబర్ 23 తరంగాలు : సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే ప్రముఖ యాంకర్ శివజ్యోతి.. ఇటీవల తిరుపతి ప్రసాదంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆమె మాటలపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు, ట్రోలింగ్ వెల్లువెత్తడంతో, శివజ్యోతి తాజాగా ఓ వీడియో విడుదల చేసి బేషరతుగా క్షమాపణలు తెలిపారు. ఇటీవల తిరుపతి దర్శనం, ప్రసాదం గురించి శివజ్యోతి చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. దీంతో మనోభావాలు దెబ్బతిన్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఆమె, తన తప్పును అంగీకరిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. "పొద్దున్నుంచీ తిరుపతి ప్రసాదం గురించి నేను మాట్లాడిన మాటలు చాలా మందిని బాధించాయి. వివరణ ఇచ్చే ముందు హర్ట్ అయిన ప్రతి ఒక్కరికీ సారీ చెబుతున్నాను," అని ఆమె పేర్కొన్నారు. తాము రూ.10,000 ఖరీదైన ఎల్1 క్యూ లైన్‌లో వెళ్లామని, ఆ ఉద్దేశంతోనే ఖరీదైన లైన్ అని అన్నానని, అంతేకానీ 'మేము ధనవంతులం' అనే అహంకారంతో కాదని ఆమె స్పష్టతనిచ్చారు. తనకు వెంకటేశ్వర స్వామి అంటే ఎనలేని భక్తి అని, నాలుగు నెలలుగా శనివారం వ్రతాలు కూడా చేస్తున్నానని తెలిపారు. "నాకు అత్యంత విలువైన నా బిడ్డను ఆ వెంకటేశ్వర స్వామే ఇచ్చాడు. అలాంటిది ఆయన గురించి నేనెలా తప్పుగా మాట్లాడతాను?" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. "నా ఉద్దేశం అది కాకపోయినా, నా మాటలు తప్పుగా ఉన్న మాట వాస్తవం. యూట్యూబ్ ఛానెళ్లు, కేసుల భయంతో కాకుండా, అలా మాట్లాడి ఉండకూడదని నాకే అనిపించింది. అందుకే క్షమాపణ కోరుతున్నాను. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు పునరావృతం కాదు," అని శివజ్యోతి స్పష్టం చేశారు. ఆమె క్షమాపణతో ఈ వివాదం సద్దుమణిగినట్లేనని భావిస్తున్నారు.

# కార్మిక హక్కులపై శరాఘాతం

- అమలులోకి వచ్చిన లేబర్ కోడ్స్



న్యూఢిల్లీ నవంబర్ 23 తరంగాలు : కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలు, నిరసనలను బేఖాతరు చేస్తూ లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు శుక్రవారం ప్రకటన చేసింది. తక్షణమే కోడ్‌లను అమలులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొంది. దీంతో వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020) శుక్రవారం నుండే అమలులోకి వచ్చాయి. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్‌లో చేసిన పోస్టులో దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న ఈ కోడ్‌లను 'స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక, ప్రగతిశీల సంస్కరణలు'గా పేర్కొన్నారు. 'ఇవి కార్మికులకు మరింత సాధికారతను కల్పిసా- యి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సులభతరం చేయడంతో పాటు దానిని ప్రగతి బాట పట్టిస్తాయి' అని కూడా ప్రధాని తెలిపారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవియా కూడా కార్మిక కోడ్ల అమలుపై ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే, మోడీ ప్రభుత్వం చెబుతున్న విధంగా కోడ్‌లు కార్మికుల జీవన స్థితిగతులను ఏ మాత్రం మార్చలేవని, వీటి కారణంగా కార్మికుల పని గంటలు పెరుగుతాయని, కార్మికుల సంక్షేమానికి బదులు ఇవి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నాయని కార్యిక సంఘాలు చెబుతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు హానికరమైనవని సీపీఐ (ఎం) గతంలోనే చెప్పింది.

### వేతన' నిర్వచనంతో ప్రభావం.

కేంద్రం తీసుకొచ్చిన కార్మిక కోడ్లు 'వేతనాలు' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చాయి. బోనస్, ఇంటి అద్దె అలవెన్స్, రవాణా భత్యం, కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. ఈ మినహాయింపులను మొత్తం వేతనంలో యాభై శాతానికి పరిమితం చేశారు (గ్రాట్యుటీ, రిట్రెంచ్‌మెంట్ పరిహారాన్ని ఇందులో చేర్చలేదు). ఫలితంగా ఉద్యోగుల ప్రయోజనాలు, య- ంజమానుల ఖర్చులపై ప్రభావం పడుతుంది. అంతేకాదు%శా%వేతనాలకు ఇచ్చిన కొత్త నిర్వచనం గ్రాట్యుటీ ఖర్చుపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుత, భవిష్యత్ ఉద్యోగులందరికీ కొత్త నిర్వచనం ప్రకారం గ్రాట్యుటీని చెల్లిస్తారు. గ్రాట్యుటీకి అర్హత పొందగోరే ఉద్యోగుల సర్వీసు కాలాన్ని ఐదు సంవత్సరాల నుంచి ఏడాదికి తగ్గించారు. అంటే ఉద్యోగులు ఒక సంవత్సరం పాటు సర్వీసులో ఉంటే వారిని గ్రాట్యుటీ లభిస్తుంది. అయితే ఇక్కడ ఓ తిరకాసు ఉంది. నిర్దిష్ట కాలానికి నియమించబడే ఉద్యోగులకే ఈ ప్రయోజనం వర్తిస్తుంది. శాశ్వత ఉద్యోగులకు గతంలో మాదిరిగానే ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుంటేనే గ్రాట్యుటీ లభిస్తుంది.

### సమస్యల పరిష్కారంలో వైఫల్యం.

సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందని గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. దీనివల్ల కార్మికులు, కార్మిక సమాజాలు పేదరికంలో కూరుకుపోతాయి. వారిలో అభద్రతాభావం కన్పిస్తుంది. ఆర్థికంగా దెబ్బతింటారు. లేబర్ మార్కెట్‌లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ సమస్యలను పరిష్కరించడంలో లేబర్ కోడ్లు విఫలమయ్యాయి. ఫలితంగా సమాజంలో శాంతి, సామరస్యానికి విఘాతం కలుగుతుంది. కార్మికుల జీవన స్థితిగతులలోనూ, పని పరిస్థితులలోనూ ఎలాంటి మార్పులు జరగవు. కోట్లాది కార్మికుల ప్రాథమిక హక్కులను తిరస్కరించడం రాజ్యాంగానికి విరుద్ధం. దీర్ఘకాలిక వృద్ధి నమూనా యొక్క స్థిరత్వంపై ప్రభావం పడుతుంది.

### హక్కులకు పరిమితులు.

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ తాజా లేబర్ కోడ్లతో నీరుకారిపోతుంది. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతుంది. లేబర్ కోడ్లు కాంట్రాక్ట్, వలస కార్మికుల హక్కులను బలహీనపరుస్తాయని విమర్శకులు చెబుతున్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కుపై పరిమితులు ఉంటాయి. సమ్మె చేయాలంటే అరవై రోజుల ముందుగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. మహిళలు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే నాథుడే ఉండడు. ముఖ్యంగా చిన్న చిన్న సంస్థలలో పని చేసే వారికి ఎలాంటి రక్షణ లభించదు. పని ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్షను, అసమానతలను నివారించేందుకు లేబర్ కోడ్లలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పైగా సమస్యలు మరింత తీవ్రతరమయ్యే ప్రమాదం కూడా ఉంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు కూడా కల్పించే పరిస్థితులు ఉండవు. ఇ-రిజిస్ట్రేషన్, ఆధార్‌తో ముడిపడిన ప్రయోజనాలు వంటివి డిజిటల్ పరిజ్ఞానం లేని కార్మికులకు ప్రతిబంధకంగా మారతాయి. మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో వారు ఈ ప్రయోజనాలను పొందడంలో సమస్యలు ఎదుర్కొంటారు. కార్మిక కోడ్లను రూపొందించే సమయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను, ఇతర భాగస్వాములను సరిగా సంప్రదించలేదు. దీంతో అవి కార్మికుల అవసరాలను పూర్తిగా తీర్చలేకపోయాయి. సామాజిక భద్రతా కోడ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలను ప్రస్తావించారు. అయితే అవి గందరగోళానికి దారి తీసే అవకాశం ఉంది.

### నేడు నిరసనలకు సిఐటియు పిలుపు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను నోటిఫై చేయడాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. లేబర్ కోడ్‌లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున నిరసనలు తెలియజేయాలని, నోటిఫై చేసిన ఉత్తర్వులను దగ్ధం చేసి నిరసనలు తెలియజేయాలని కార్మికులకు, కార్మిక సంఘాల నాయకులకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని చెప్పారు. బీహార్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయడంతో తన కుటిలత్వాన్ని బయటపెట్టుకుందని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్‌ల రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

# అనిల్ రావిపూడికి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చిన చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు' దర్శకుడు అనిల్ రావిపూడికి ఒక ప్రత్యేకమైన బహుమతి ఇచ్చి ఆశ్చర్యపరిచారు. ఆదివారం అనిల్ రావిపూడి పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి ఆయనకు ఖరీదైన వాచ్‌ను బహూకరించారు. చిత్ర యూనిట్ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. మెగాస్టార్ నుంచి ఊహించని బహుమతి, ఆత్మీయ శుభాకాంక్షలు అందడంతో అనిల్ రావిపూడి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా అనిల్ రావిపూడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "నా దర్శకుడు అనిల్ రావిపూడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. సెట్‌లో మీ ఉత్సాహం, మీ దర్శకత్వ శైలి ప్రతీ క్షణాన్ని ప్రత్యేకంగా మారుస్తాయి. 2026 సంక్రాంతికి థియేటర్లలో మన 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రంతో పండగ వాతావరణాన్ని పంచుకోవడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. వెంకట్ మాస్టర్ నేతృత్వంలో ఈ యాక్షన్ సన్నివేశాలను చాలా స్టైలిష్‌గా, కొత్త పద్ధతిలో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార మూడోసారి నటిస్తుండగా, విక్టరీ వెంకటేశ్ ఒక కీలక అతిథి పాత్రలో కనిపించనున్నారు. చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, 2026 సంక్రాంతికి సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ప్రభాస్ 'స్పిరిట్' ప్రారంభం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, 'యానిమల్' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్' లాంఛనంగా ప్రారంభమైంది. ఈ చిత్ర పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరై, ముహూర్తం షాట్ కు క్లాప్ కొట్టారు. హైదరాబాద్‌లో ఆదివారం ఈ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ తృప్తి దిమ్రి, నిర్మాతలు భూషణ్ కుమార్, వంగా ప్రణయ్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని టీ-సిరీస్, వంగా పిక్చర్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు.






# నాగ చైతన్య కొత్త సినిమా.. పవర్‌ఫుల్ టైటిల్‌తో ఫస్ట్ లుక్ విడుదల

యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 24వ చిత్రం (%చీజ%24) టైటిల్‌ను, ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు 'వృషకర్మ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోషల్ మీడియా ద్వారా ఈ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసి, నాగ చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చైతన్య లుక్ ఆకట్టుకునేలా ఉందని ప్రశంసించారు. 'విరూపాక్ష' చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న కార్తీక్ దండు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'వృషకర్మ' అనేది సంస్కృత పదం కాగా, తాను చేసే పనిపై పూర్తి శ్రద్ధ పెట్టి దాన్ని సాధించేవాడు (కార్యసాధకుడు) అని అర్థం. ఈ టైటిల్ నాగ చైతన్య పాత్ర స్వభావానికి అద్దం పడుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. మైథలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'విరూపాక్ష' తరహాలోనే ఉత్కంఠభరిత కథనంతో, అద్భుతమైన విజువల్స్‌తో ఈ సినిమా ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో నాగ చైతన్య సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. 'కాంతారా' ఫేమ్ అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంతో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




# నాగచైతన్యా.. 'వృషకర్మ'లో నీ లుక్ సూపర్ సాలిడ్ - మహేశ్ బాబు



అక్కినేని హీరో నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా ఫస్ట్ లుక్‌ను సూపర్ స్టార్ మహేశ్ బాబు విడుదల చేశారు. 'విరూపాక్ష' ఫేం కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ నటిస్తున్న ఈ చిత్రానికి 'వృషకర్మ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన మహేశ్ బాబు.. నాగచైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "నాగచైతన్యా... నీ 'వృషకర్మ' లుక్ సూపర్ సాలిడ్‌గా ఉంది, ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. 'వృషకర్మ' ఫస్ట్ లుక్‌లో నాగచైతన్య ఓ కోట ముందు చేతిలో ఆయుధంతో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆయన లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటివరకు లవ్, యాక్షన్ కథలతో అలరించిన చైతూ, ఈ సినిమాతో పూర్తిగా కొత్త జానర్ అయిన మైథలాజికల్ థ్రిల్లర్‌ను ప్రయత్నిస్తున్నారు. ఇందులో ఆయన ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనుండగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా ఆర్కియాలజిస్ట్ 'దక్ష' పాత్ర పోషిస్తు న్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో కొండలు, గుహలతో కూడిన ఓ భారీ సెట్‌ను నిర్మించి కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఎస్‌వీసీసీ పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తుండగా, సుకుమార్ రైటింగ్స్ కూడా భాగస్వామిగా ఉంది.

# ఆగింది ఐబొమ్మే.. పైరసీ కాదు




పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించినా ఫలితం లేకుండా పోయింది. ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసి ఐబొమ్మతో పాటు బప్పం టీవీ సైట్ లను క్లోజ్ చేసినా సినిమా పైరసీ ఆగడంలేదు. ఆగింది ఐబొమ్మే తప్ప పైరసీ కాదని తాజాగా తేలింది. శుక్రవారం విడుదలైన సినిమాలన్నీ ఒకే రోజులో పైరసీ సైట్లలో ప్రత్యక్షం కావడమే దీనికి నిదర్శనం. ఐబొమ్మ కన్నా ముందునుంచే సినిమాలను పైరసీ చేస్తున్న మూవీరూల్జ్ సైట్ లో తాజా సినిమాలన్నీ ప్రత్యక్షమయ్యాయి. థియేటర్లలో వీడియో కెమెరాతో రికార్డు చేసి ఈ సైట్ లో అప్ లోడ్ చేసినట్లు తెలుస్తోంది. తాజా సినిమాలు అల్లరి హీరోగా వచ్చిన 12ఏ రైల్వే కాలనీతో పాటు సంతాన ప్రాప్తిరస్తు, రాజు వెడ్స్ రాంబాయి, ప్రేమంటే సినిమాలు మూవీరూల్జ్ సైట్ లో కనిపిస్తున్నాయి. విడుదలైన ఒక్కరోజులోనే సినిమాలు పైరసీ సైట్ లో ప్రత్యక్షం కావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com